క్లుప్తంగా

బాధితులకు ఎంపీ మోపిదేవి ఆర్థిక సాయం



రేపల్లె రూరల్: పట్టణంలోని 21వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త సయ్యద్ రజియా కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతోంది. ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు విషయం తెలుసుకుని, అందజేసిన రూ.20వేల నగదును వార్డు పార్టీ నాయకులు షేక్ జమీర్, లియాకత్ బాషా బాధితురాలికి ఇచ్చారు. ఇటీవల గణపతి నిమజ్జనంలో కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన 24వ వార్డుకు చెందిన పడమటి విజయ్, కొండేటి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.10వేల చొప్పును ఎంపీ ప్రకటించిన ఆర్థిక సాయాన్ని వార్డు కౌన్సిలర్ కోటేశ్వరరావు అందజేశారు.

లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి



పిట్టలవానిపాలెం: మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం ఆయన స్థూపం వద్ద ఖాజీపాలెం గ్రామస్తులు వాళులర్పించారు. ప్రముఖ వైద్యులు అంజిరాజు, వైస్ ఎంపీపీ దెందకూరి సీతారామరాజు, అలకాపురం సర్పంచ్ మంతెన గంగరాజు మాట్లాడుతూ జై జవాన్.. జై కిసాన్ అనే నినాదంతో స్వాతంత్రోద్యమంలో శాస్త్రి పాల్గొన్నారని అన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.55 వేలు విరాళం



బాపట్ల: బాపట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి అన్నం రవీంద్రకుమార్ తన తండ్రి ముక్తేరరావు జ్ఞాపకార్థం రూ.55వేల నగదు చెక్కును ఎమ్మెల్యే కోన రఘుపతికి అందించారు. దేవాలయం అభివృద్ధికి అన్నం ముందుకురావటం ఎంతో సంతోషమని ఎమ్మెల్యే అభినందించారు.

నేడు 'సురక్ష' వైద్య శిబిరాలు

వేమూరు: మండలంలోని కుచ్చెళ్లపాడు, చుండూరు మండలంలోని అంబేడ్కర్ నగర్, అమర్తలూరు మండలంలోని గోవాడ, కొల్లూరు మండలంలోని చినపులివర్రు, భట్టిప్రోలు మండలంలోని పెదపులి వర్రు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మంగళవారం నిర్వహించనున్నట్లు పెర వలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

బాపట్లటౌన్: ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని సూర్యలంక రోడ్డులో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే గుంజి శ్రీనాథ్ (21) చెడు వ్యసనాలకు బానిసై మద్యం మత్తులో సోమవారం ఉరివేసుకొని అత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు పోలీసులు తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ షేక్ రఫీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చుండూరు గురుకులానికి స్టేషనరీ, ఫ్యాన్లు అందజేత



చుండూరు(వేమూరు): మా గురుకులం - మా వంతు అనే కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా, వాకాడు, చిల్లకూరు గురుకుల పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థుల బృందం చుండూరు అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు సోమవారం సుమారు రూ.50వేల విలువైన ఫ్యాన్లు, స్టేషనరీని అందజేశారు. మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని నివాళుల ర్పించారు. 1995-2001లో తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, బాబురావు, మోహనరావును ఘనంగా సత్కరించి, ఆశీస్సులను తీసుకున్నారు. చుండూరు గురుకులానికి 20 సీలింగ్ ఫ్యాన్లు, స్టేషనరీని అందజేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. చుండూరు పంచాయతీ కార్యదర్శి ఇంటూరి శివరామకృష్ణ, వాసు నాయక్, పూర్వ విద్యార్థులు దండు ప్రసాద్, మావుడూరి సురేష్, పుచ్చలపల్లి కోటయ్య, గేరా చిన్నారావు, కిషోర్ కోటయ్య, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

మహాత్మా..నీ మార్గం అనుసరణీయం

నిజాంపట్నం: మహాత్మా గాంధీ ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకువెళ్లాలని వాసవి క్లబ్ నిజాంపట్నం ప్రెసిడెంట్ భయ్యా శ్రీనివాసరావు అన్నారు. జాంపట్నంలో వాసవి క్లబ్, ఆల్ మర్చంట్స్ అసోసియేషన్, మండల, టౌన్ ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ సెక్రటరీ వెంకట హనుమాన్, ట్రెజరర్ వెంకట నాగగోపీ, ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లిపర రామకృష్ణ, ఆలపాటి మహేంద్రకుమార్, నాళ్ళం సురేష్, సీతారామాంజనేయులు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అడవుల దీవిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శౌంతి శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వంకాయల గిరిధర్, అద్దేపల్లి లక్ష్మీనరసింహారావు, బెజవాడ శ్రీను, అద్దేపల్లి కోటేశ్వరరావు, మద్దుల నారాయణ, అద్దేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

బాపట్ల: మహాత్మ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. గ్రామ స్వరాజ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని గాంధీ కన్నకలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల వ్యవస్థతో నెరవేర్చారని తెలిపారు. స్థానిక గడియార స్తంభం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, పార్టీ మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్యనారాయణ, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, గవిని కృష్ణమూర్తి, రంగారావు, నర్రావుల వెంకట్రావు, తన్నీరు అంకమ్మరావు, వేణుగోపాల్‌రెడ్డి, దాశి శేషగిరిరావు, బూర్లె అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

పిట్టలవానిపాలెం: గ్రామ స్వరాజ్యానికి బీజం వేసిన మహానాయకుడు మహాత్మా గాంధీ అని అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు పీఏసీఎస్ చైర్మన్ మండే విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోన రఘుపతి

ఖాజీపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ కుంఠం అనూష, ప్రసన్నరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి గాంధీజి చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దెండుకూరి సీతారామరాజు, సొసైటీ అధ్యక్షుడు కూసంపూడి దేవేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళి

భట్టిప్రోలు: మహాత్మా గాంధీజి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్, ఎంపీటీసీ మురుగుడు శ్రీనివాసరావు, డొక్కు ప్రకాష్‌లు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొతరపు శ్రీనివాసరావు మహాత్ముడికి నివాళులర్పించారు. కోనేటిపురం పంచాయతీ కార్యలయంలో సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), పంచాయతీ కార్యదర్శి అడిగోపుల చినవెంకటేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కేసన కృష్ణయ్య, ఐలవరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గాంధీజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రథం సెంటరులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు. వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

గాంధీ శాంతి మార్గం అనుసరణీయం

కొల్లూరు: మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి జీవనం సాగించాలని బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ యూత్ విభాగం అధ్యక్షుడు మేరుగ చందన్ నాగ్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వినర్ సూర్యదేవర రామకృష్ణ, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, కార్యనిర్వాహక సభ్యుడు చిలకా ప్రకాశం, నాయకులు సింగం కృష్ణప్రసాద్, పొలిమట్ల జోసఫ్, పల్లెకొండ ప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

నగరం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆహింస మార్గంలో పయనించి, పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ గోగినేని హనుమంతరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహాత్మునికి ఆర్యవైశ్య సంఘ నేతల నివాళి

కొల్లూరు: మండలంలో గాంధీ జయంతి కార్యక్రమాలు జరిగాయి. మహాత్ముని విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండు సెంటరులోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద గాంధీజీ విగ్రహానికి కొల్లూరు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం, శ్రీవాసవి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గొడపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త ఆదిలక్ష్మితో కలసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సీతయ్య, పబ్బిశెట్టి సత్యకుమార్, రామపూర్ణయ్య పాల్గొన్నారు.

పెరవలిలో గాంధీ జయంతి

పెరవలి(వేమూరు): పెరవలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాది వెంకట లక్ష్మీరాజ్యం మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. చెరువు బుచ్చి రామయ్య, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

గాంధీకి ఘన నివాళి

అంబేడ్కర్ నగర్(వేమూరు): గాంధీ త్యాగాలు చరస్మరణీయమని ఎంపీపీ జాలాది రూబేను అన్నారు. చుండూరు మండలంలోని అంబేడ్కర్ నగర్‌లో మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. గ్రామ సచివాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ ఎం .విజయ భాస్కర్ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

కర్లపాలెం: జాతిపిత మహాత్మా గాంధీ పోరాట పటిమ ఆదర్శవంతమైనదని ఎంపీపీ యారం వనజ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ అమర్తలూరి ఎలీషాబాబుతో కలిసి గాంధీ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కేశవనారాయణ, మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గాంధీజీ చిత్ర పటానికి ఖాజీపాలెం ప్రజాప్రతినిధుల నివాళి



అంబేడ్కర్ నగర్‌లో గాంధీ చిత్రపటానికి నివాళి



కర్లపాలెంలో గాంధీ చిత్ర పటానికి ఎంపీపీ, అధికారుల నివాళి



నిజాంపట్నంలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకుల నివాళి



భట్టిప్రోలు ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎంపీపీ, జెడ్పీటీసీ నివాళి



గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మేరుగ చందన్ నాగ్



నగరంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ, ఎంపీడీఓ నివాళి



కొల్లూరు బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ సభ్యుల నివాళి



పెరవలిలో గాంధీ చిత్రపటానికి నివాళి

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

రేపల్లె రూరల్: వైఎస్సార్ సీపీ విజయానికి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. నగరం మండలం చిరకాలవారిపాలెంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన కొప్పుల రమాదేవి(మేస్త్రి), 25 కుటుంబాల సభ్యులను రేపల్లె పట్టణంలోని తన కార్యాలయంలో ఎంపీ మోపిదేవి సోమవారం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రజలు వైఎస్సార్ సీపీపై ఉన్న నమ్మకంతో పార్టీలోకి వచ్చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు వైఎస్సార్ సీపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, నాయకులు విచారపు ప్రేమ సుధాకరరావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ మోపిదేవి రమణారావు

మానసిక స్థిరత్వానికి కరాటే దోహదం

బాపట్ల అర్బన్: ప్రాచీన భారత యుద్ధ కళ కరాటే మానసిక స్థిరత్వానికి బాటలు వేస్తుందని కరాటే మాస్టర్ ఎం.భావన్నారాయణ అన్నారు. స్థానిక కొత్రా వారి వీధి కృష్ణ మందిరం ఆవరణంలో కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం అభినందన సభ జరిగింది. ఈ నెల 1న విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ విజేతలను అభినందించారు. 8 -11 సంవత్సరాల విభాగంలో సీహెచ్ మిథిల్, జి. లోహిత బంగారు పతకాలు సాధించినట్లు వెల్లడించారు. పి. భరత్, సీహెచ్ ఈక్షిత వెండి పతకాలను, పూర్విక, ఐ.మేఘన, సుశాంత్, పవన్ కాంస్య పతకాలతో మెప్పించారని చెప్పారు. 11 -13 సంవత్సరాల కేటగిరీలో కె. కార్తీక్, ప్రజ్ఞాన్ బంగారు పతకాలు, పి. నిశాంత్ కాంస్య పతకం, హర్షిత తృతీయ బహుమతిని సాధించినట్లు చెప్పారు. అభినందన సభలో జె.విజయకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కరాటే మాస్టర్ భావన్నారాయణ

చంద్రబాబు రజకులను అగౌరవపరుస్తున్నారు

- టీడీపీ రజక సాధికార కమిటీ చైర్మన్ రామకృష్ణను అరెస్టు చేయాలి
- రాజమండ్రి జైల్లో దోభీ సేవల్ని చంద్రబాబు నిరాకరించటం కోర్టు ధిక్కరణ
- రజక మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరాం



బాపట్ల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా, వైఎస్సార్ సీపీ శ్రేణుల బట్టలు ఉతకరాదని తెలుగుదేశం పార్టీ రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ ప్రకటించడంపై రజక మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాపట్ల వచ్చిన జయరాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుకీ - రజక వృత్తికి సంబంధం ఏంటని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో ఐటీ ఉద్యోగిని రజకుల్ని ఎదవలుగా సంబోధించటాన్ని టీడీపీలోని రజక నాయకులు ప్రశ్నించలేదన్నారు. నిరసన తెలపటం హక్కు - బహిష్కరించటం నేరం అని, అది తెలియక పోవడం సిగ్గుచేటన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడు ఏమైనా రజకుడా? అని జయరాం ప్రశ్నించారు. రజకులకు ఎస్సీ రిజర్వేషన్ ఇస్తామని, 4 దశాబ్దాలుగా రజకుల ఓట్లు వేయించుకుంటున్న తెలుగుదేశం పార్టీ మోసగించిందన్నారు. రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు నాయుడు, జైలు దోభీ సేవల్ని నిరాకరించి, తన బట్టల్ని బయటకు పంపి ఉతికించుకోవడం కోర్టు ధిక్కరణ అన్నారు. ఏసీబీ కోర్టు జడ్జి రాజమండ్రి జైల్లో కల్పించిన సౌకర్యాలలో బయట నుంచి బట్టలు ఉతికించుకోవచ్చనే వెసులుబాటు లేదన్నారు. రజకులపై నమ్మకం ఉంటే చంద్రబాబు తన బట్టల్ని జైలులోనే ఉతికించుకునేవారన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు

రేపు పెరవలిలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

పెరవలి(వేమూరు): వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం విద్యుత్ రంగంలో పలు మార్పులు తీసుకొని రావడం జరిగిందని విద్యుత్ శాఖ డీఈ వీవీ చిరంజీవి అన్నారు. పెరవలి గ్రామంలో రూ.4.5 కోట్లతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభిస్తారని సోమవారం వెల్లడించారు. పెరవలిలో తోటకూర కోటేశ్వరరావు, దుర్గాంబ దంపతుల జ్ఞాపకార్థకం కుమారుడు అంబ్రిష్ 40 సెంట్లు స్థలం ఇవ్వడంతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల పెరవలిపాలెం, పెరవలి, చావలి, కోడిపర్రు, పెనుమర్రు గ్రామాలకు మెరుగైన విద్యుత్ అందించడం జరుగుతుందని చెప్పారు. జంపనిలో కూడా మెరుగైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం రూ.2.5 కోట్లతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చంపాడు, పోతుమర్రు గ్రామాలకు నూతన విద్యుత్ లైన్లను రూ.25 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వరహాపురం, బూతుమల్లి, బేతేలు పురం గ్రామాలకు రూ.30 లక్షలతో, కుచ్చెళ్లపాడు, వెల్లబాడు, గ్రామాలకు రూ.20 లక్షలతో, అబ్బనగూడవల్లి, రూ.15 లక్షలతో లైను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో అగ్రికల్చర్, గృహ విద్యుత్‌కు ఒక్క ఫీడరుపై విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని, ఇక్కడ వేర్వేరు ఫీడర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



పెరవలిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

సూరేపల్లి(భట్టిప్రోలు): తక్కువ పెట్టుబడితో అధిక లబ్ధి పొందేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుందని సూరేపల్లి యూనిట్ ఇన్‌చార్జి డి. ఝాన్సీరాణి అన్నారు. సూరేపల్లి పరిధిలోని వేమవరంలో సోమవారం పంటలను ఆశించే పచ్చ, లద్దె పురుగులను సామూహికంగా నశింపజేసేందుకు అగ్ని అస్త్రం తయారు చేసుకునే విధానాన్ని రైతులకు స్వయంగా తయారు చేసి, చూపారు. అలాగే దశపర్ణి కూడా తయారు చేశారు. ఝాన్సీరాణి మాట్లాడుతూ పచ్చి మిరపకాయలు, వెల్లుల్లి, వేపాకు, జిల్లేడు ఆకులు, ఆవు మూత్రం కలిపి తయారు చేసిన అగ్ని అస్త్రం పంటలలో రసం పీల్చే పురుగులను గుడ్డు దశలో నివారించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పురుగు మందుల వాడకాన్ని నిలుపుదల చేసి, కషాయాలు వాడటం వల్ల ఖర్చు తగ్గడమే కాక ఆరోగ్యకరమైన ఆహారం అందరికీ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.



కషాయాలు తయారు చేస్తున్న రైతులు, మహిళలు

గ్రేస్ ఫౌండేషన్ అధినేతకు సన్మానం

భట్టిప్రోలు: పల్నాడు జిల్లా వినుకొండ తారకరామ కల్యాణ మండపంలో సోమవారం బెజవాడ చారిటబుల్ ట్రస్ట్, లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి భరత నాట్య సమ్మేళనం, సమాజ సేవకుల ఎక్స్‌లెన్సీ అవార్డుల ప్రదానం జరిగింది. 72 మందికి వివిధ విభాగాలలో నిష్ణాతులైన వారికి అవార్డులు అందజేశారు. గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పల్లెకోన నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధినేత కైతేపల్లి షాలేమ్‌రాజు, ఏపీ ఇన్‌చార్జ్ య న్నం సురేష్ అవార్డులను అందుకున్నారు. లిటిల్ చాంప్స్ అకాడమి చైర్మన్ బుచ్చేశ్వరరావు, వినుకొండ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా, మున్సిపల్ కమిషనర్ డి. వెంకయ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, సీఐ ఎస్. సాంబశివరావు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



షాలేమ్‌రాజుకు మెమెంటో ప్రదానం

నేడు ఖాజీపాలెంలో 'సురక్ష' వైద్య శిబిరం

పిట్టలవానిపాలెం: ఖాజీపాలెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు కుంతం ప్రసన్నరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖాజీపాలెం కేవీఆర్ అండ్ ఎంకేఆర్ కళాశాలలో ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి పాల్గొంటారని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పరిశీలన

పిట్టలవానిపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరంలాంటిదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు మండే విజయ్ కుమార్ అన్నారు. అలకాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంతెన గంగరాజు, మహిళా ఆరోగ్య కార్యకర్త అరుణకుమారి, సచివాలయ కార్యదర్శి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెదపులివర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

భట్టిప్రోలు: పెదపులివర్రు సచివాలయం పరిధిలోని ప్రజలకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయభ్కారి, సర్పంచ్ నీలా ఉషారాణి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.